www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 15 జనవరి 2023
5
వైఎస్ఆర్

తీవ్రంగా గాయపడిన పావని, అభితేజరెడ్డి

ఆత్మహత్య చేసుకున్న నరసింహారెడ్డి

దారుణం

కొడుకు, కూతురిపై గొడ్డలితో దాడి
అనంతరం ఆత్మహత్య చేసుకున్న తండ్రి
తండ్రి మృతి, కొన ఊపిరితో పిల్లలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

చిన్నప్పటి నుంచి అల్లారు ముద్దుగా పెంచుకున్న తన పిల్లల్ని కసాయి తండ్రి కర్కష్కంగా అత్యంత దారుణంగా గొడ్డలితో దాడి చేశాడు. తరువాత తానూ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన ప్రొద్దుటూరు మండలంలోని నక్కలదిన్నె గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలు... నక్కలదిన్నె గ్రామానికి చెందిన బసిరెడ్డి నరసింహారెడ్డి (47)పురుగుల మందు ఏజెన్సీలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొద్ది రోజులుగా ఆరోగ్యం బాగలేక ఇంటి వద్దే ఉండేవాడు. అతనికి కుమార్తె పావని, కుమారుడు అభితేజరెడ్డి ఉన్నారు. వీరిలో కుమార్తె 9వ తరగతి, కుమారుడు 10వ తరగతి చదువుతున్నారు. శుక్రవారం రాత్రి కొడుకు, కుమార్తెతో కలసి హాలులో పడుకున్నాడు. అతని భార్య మరో గదిలో పడుకుంది. ఆమె నిద్రిస్తున్న సమయంలో గదికి బయట నుంచి గడియపెట్టాడు. 11-12 గంటల సమయంలో పిల్లలిద్దరూ నిద్రిస్తుండగా గొడ్డలితో అత్యంత దారుణంగా నరికాడు. వెంటనే అతనూ వంటింట్లోకి వెళ్లి రెండు డబ్బాల పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బెడ్‌రూమ్‌లో ఉన్న భార్య కేకలు విని చుట్టుపక్కల వారు వచ్చి గది గడియ తీశారు. హాలులో ఇద్దరు పిల్లలు రక్తపు మడుగులో పడి ఉండడం చూసి ఆమె దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న ముగ్గురిని స్థానికులు ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే నరసింహారెడ్డి మృతిచెందాడు. పిల్లల పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆస్పత్రికి తరలించారు. కొడుకు, కుమార్తెలను కిరాతంగా చంపి, తాను ఆత్మచేసుకోవడానికి గల కారణాలు పూర్తిగా తెలియలేదు. ఇదీలా ఉండగా మృతుడు అనారోగ్యం కారణంగా ఐదేళ్లుగా ఏపని చేయకుండా ఇంట్లో ఖాళీగా ఉండేవాడని, అతని మానసిక పరిస్థితి కూడా బాగాలేదని స్థానికులు పేర్కొంటున్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనలో నక్కదిన్నె గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఆశాజనకం

ఆనందంలో వరి రైతులు
ఎకరాకు 30 నుంచి 40 బస్తాలు
బస్తా ధర రూ.1500కు పైనే..
కొనుగోలు కేంద్రాల వైపు చూడని రైతులు

పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న అధికారులు (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - చాపాడు

వరి పంట సాగు చేస్తే ఉరి వేసు కున్న ట్లే అన్న నానుడి రైతుల్లో అధికంగా వినిపిస్తుం టుంది. అందుకు అనుగుణంగా సాగు కూడా జిల్లా వ్యాప్తంగా తగ్గుముఖం పట్టింది. అయితే సాగు అనంతరం పరిస్థితులు అందుకు భిన్నంగా మా రాయి. తెగుళ్ల బెడద తగ్గడం, దిగుబడి గతంలో ఎన్నడూ లేని విధంగా ఆశాజనకంగా ఉండడం, ఎలాంటి నిబంధనలు లేకుండానే వ్యాపారులు వద్దనే గిట్టుబాటు ధర అమలవుతుండడంతో రైతుల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. వరి ధాన్యం దిగుబడితో పాటు నాణ్యత కూడా ఆశా జనకంగా ఉందని రైతులు వ్యాపారులు పేర్కొం టున్నారు. కొనుగోలు కేంద్రాల్లో మాత్రం ఇంకా ఎక్కడా ఏర్పాటు చేయలేదు. దళారుల బెడద ఎక్కువగా ఉంది.

జిల్లాలో ఖరీఫ్‌లో వరి సాగు...

జిల్లాలో కెసి కెనాల్, కుందూ, పెన్నా, బ్రహ్మసాగర్, మైలవరం తదితర నీటి వనరుల ఆధా రంగా 1.10 లక్షల ఎకరాలలో వరి పంటను రైతు లు సాగు చేశారు. జిల్లాలోని మైదుకూరు, చాపాడు, దువ్వూరు, ఖాజీపేట, బి.మఠం మండ లాల పరిధిలో 53 వేల ఎకరాలలో సాగు చేశారు. మైలవరం, పెండ్లిమర్రి, ప్రొద్దుటూరు, వల్లూరు, వేంపల్లి, అట్లూరు, చెన్నూరు, చింతకొమ్మదిన్నె, గోపవరం, కలసపాడు, కోడూరు తదితర మం డలాల్లో అత్యధికంగా రైతులు వరి పంటను సాగు చేశారు. ఎకరాకు ప్రస్తుతం 2200 నుంచి 4 వేల కిలోల వరకు వరి ధాన్యం దిగుబడి వస్తో ంది. 32 నుంచి 42 బస్తాల వరకూ దిగు బడి వస్తోంది. వరి పంట సాగుకు రూ.30 నుంచి 35 వేల వరకు ఖర్చులు అవుతుంది. జిల్లాలో పది లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి అందు బాటులో ఉంది.

పంట కోత ప్రయోగాలు...

ఖరీఫ్‌లో సాగైన వరిలో పంట కోత ప్రయోగాన్ని వ్యవసాయ అధికారులు, ఎఎస్ఒలు, రెవెన్యూ సిబ్బంది నిర్వహిస్తున్నారు. ఐదు మీటర్ల పొడవు, ఐదు మీటర్ల వెడల్పు ఆధారంగా కొంత మంది రైతులు పొలాలలో ఖరీఫ్ కు సంబంధించి పంటకోత ప్రయోగాలను చేపడుతున్నారు. ప్రస్తుతానికి చాపాడు మండల పరిధిలో 16 రెవిన్యూ గ్రామాలలో 64 మంది రైతులు పొలాలలో ఖరీఫ్‌కు సంబంధించి పంట కోత ప్రయోగాలను చేపట్టారు. ప్రతి ప్రయోగంలో 15 నుంచి 20 కిలోల దిగుబడి వస్తుందని అధికా రులు పేర్కొంటున్నారు. ఈ ప్రకారం ఎకరానికి 32 నుంచి 40 బస్తాల దిగుబడి వస్తుందటున్నారు.

అమలవుతున్న గిట్టుబాటు ధర...

ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధరను ఏ గ్రేడ్ రకం క్వింటాలుకు రూ.1,960, బి గ్రేడ్‌కు రూ.1,940 చెల్లించనున్నారు. రైతులు మద్దతు ధర పొందాలంటే నాణ్యతా ప్రమాణాల్లో తేమ 17 శాతానికి మించి ఉండకూడదు. కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చే ధాన్యంలో తేమ శాతంతో పాటు, దుమ్ము, తాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని. వేస్టేజ్ ఒక శాతం కన్నా ఎక్కువగా ఉండకూడదు. మట్టిపెళ్లలు, రాళ్ళు ఒక శాతం మించొద్దు. పాడైన రంగు మారిన, మొలకెత్తిన ధాన్యం 5 శాతంలోపే ఉండాలి. పూర్తిగా తయారు కానీ, ముడుచుకోపోయిన ధాన్యం 3 శాతానికి మించొద్దని అధికారుల నిబంధనలు ఉన్నాయి. పంట పోలాలలో ఎలాంటి నిబంధనలు లేకుండానే వ్యాపారులు గిట్టుబాటు ధర కంటే అధిక ధరలకు కొనుగోలు చేపడుతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల అవసరం లేకుండా పోయింది. కొనుగోలు కేంద్రాలు ఎక్కడా ప్రారంభం కాలేదు. రైతులు వాటి గురించి పట్టించుకోవడం లేదు.

వరి పంట దిగుబడి బాగుంది.

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన వరి పంట తెగుళ్ల బారిన పడకుండా ఆశాజనకంగా ఉంది. ఎకరాకు 32 బస్తాలు తగ్గకుండా దిగుబడి వస్తున్నది. 8 ఎకరాలు కౌలుకు తీసుకొని వరి పంట సాగు చేశాను. ప్రస్తుతం పంట పోలాలలోనే బస్తా ధర రూ.1500 ఉండడంతో కాస్త ఊరటగా ఉంది.

- రామ్మోహన్, కౌలు రైతు, మైదుకూరు.

గత ఏడాది కంటే మెరుగైన దిగుబడి.

వరి పంట దిగుబడి ఆశాజనకంగా ఉన్నది గత ఏడాది కంటే రెట్టింపుగా దిగుబడి వచ్చినది. నాలుగు ఎకరాలలో వరి పంట సాగు చేపట్టాను. ఎకరాకు 34 బస్తాల ప్రకారం దిగుబడి వచ్చినది. ధాన్యాన్ని నిల్వ ఉంచేందుకు ఏర్పాట్లు చేపడు తున్నాం. వరి పంటకు గిట్టుబాటు ధర ఈ ఏడాది అమలు అవుతుంది. **- రామ చంద్రారెడ్డి, రైతు, చియ్యపాడు, చాపాడు.**

పంట దిగుబడి ఆశాజనకం

చాపాడు మండల పరిధిలో 15 వేల ఎకరాలలో వరి పంట సాగైనది. ఇప్పటికే 70 శాతం పంట నూర్పిడి పూర్తయింది. పంటకోత ప్రయో గాలు కూడా చాలా వరకు పూర్తయ్యాయి. 15కిలోల నుంచి 20 కిలోల వరకు దిగుబడి వస్తున్నది. పెద్ద గురువలూరు ప్రాంతంలో అధిక దిగుబడి వచ్చినది. రైతులు మార్కెట్ లో గిట్టుబాటు ధర ఉండడంతో రైతు భరోసా కేంద్రాల వద్దకు రావడం లేదు.

- మ్యాగీ, వ్యవసాయాధికారి, చాపాడు.

జిఒ ప్రతులు దగ్ధం చేస్తున్న అఖిలపక్ష నాయకులు

చీకటి జిఒను రద్దు చేయాలని
భోగి మంటల్లో ప్రతులు దగ్ధం
అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి - కడప అర్బన్

అప్రజాస్వామిక జీవో రద్దు చేయాలని, సిఎం జగన్మోహన్ రెడ్డి మొండి వైఖరి విడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం తెల్లవారుజామున ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట సంక్రాంతి భోగి మంటల్లో జీవో ఒకటి ప్రతులను అఖిలపక్షం ఆధ్వర్యంలో దగ్ధ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ 1861లో బ్రిటిష్ ప్రభుత్వం భారత ప్రజలు చేస్తున్న స్వాతంత్ర్య పోరాటాన్ని అణిచివేయడానికి, దేశ ప్రజలపై నిరంకుశ 1861 పోలీస్ యాక్ట్, 144 ఐపిసి, 30 యాక్ట్ తెచ్చి అమలు చేశారని తెలిపారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం కూడా అలాంటి ఆలోచన చేస్తోందని పేర్కొన్నారు. ఇది భారత స్వాతంత్రోద్యమం త్యాగాలు, భారత లిఖిత రాజ్యాంగం, భారత ప్రజలకు ఇచ్చిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కాలరాయటమేనని విమర్శించారు. రాష్ట్ర హైకోర్టు మధ్యంతర వ్యాఖ్య చేస్తూ పోలీస్ యాక్ట్ 1861 రాష్ట్రంలో అమలు జీవో తీసుకురావటం సరైంది కాదని తీర్పు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం, సిఎం మొండి వైఖరి వీడి జీవోను వెనక్కి తీసుకోకపోవడం వల్ల భవిష్యత్తులో చరిత్ర హీనుడిగా ముద్రపడుతుందని వారు హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఐ సీనియర్ నాయకులు ఎల్.నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజలను అణిచివేసే, ప్రజా ఉద్యమాలను నిర్బంధించే చట్టాలు తెచ్చిన ప్రభుత్వాలు ఏ ఒక్కటి నిలవలేదని పేర్కొన్నారు. కాల గర్భంలో ప్రజలు భూస్థాపితం చేశారని, చరిత్ర తెలుసుకుని సిఎం నిర్ణయాలు తీసుకుంటే మంచిదని, లేకుంటే ప్రజలు వైసీపీని, జగన్ను ఇంటికి పంపిస్తారని హెచ్చరించారు. టిడిపి సీనియర్ నాయకులు అలంఖాన్ పల్లె లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాల పాదయాత్రలను, బస్సు యాత్రలను అడ్డుకోవడానికి గుంటూరు, కందుకూరు దుర్ఘటనలలో పోలీసు వైఫల్యాన్ని కప్పిపుచ్చటానికి, జీ.వో నంబర్ ఒకటి పోలీస్ యాక్ట్ 1861 తెచ్చారని, దీనిపై టిడిపి పోరాడుతుందని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసులు మాట్లాడుతూ దుర్మార్గమైన పోలీస్ యాక్ట్ 1861అమలు జీ.వో ఒకటిని ప్రతిఘటిస్తామని వెనక్కి తీసుకునే వరకు ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎ.సత్తార్, లోక్ సత్తా నాయకులు కృష్ణ, సిపిఐ సీనియర్ నాయకులు ఎల్.నాగ సుబ్బారెడ్డి, పులి కృష్ణమూర్తి, సిపిఐ నగర కార్యదర్శి వెంకటశివ, సిపిఎం నగర కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, ఓబులేసు, వివిధ ప్రజా సంఘాల పార్టీల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

టిడిపి ఆధ్వర్యంలో... తెల్లవారుజాము నగరంలోని మద్రాస్ రోడ్డులో ఉన్న కొండాయపల్లి ఎన్టీఆర్ విగ్రహం వద్ద వైసిపి ప్రభుత్వం తెచ్చిన చీకటి జీవో ఒకటి కాపీలను భోగిమంటల్లో దగ్ధం చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్ బాబు, నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానపురెడ్డి శివకొండా రెడ్డి ,తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు నక్కల శివరామ్, అధికార ప్రతినిది అమ్మురి బాలదాసు,బుర్రి రెడ్డయ్య యాదవ్, మెకల వేంకటేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు జింకశ్రీనివాసులు, సి.ఎస్.నాసర్ ఆలీ, వరప్రసాద్, మాసా కోదండరామ్, నభీకోట శ్రీనివాసులు, టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు పేనుబాల ప్రేమ్ కుమార్, శివ శంకర్‌రెడ్డి , బండి జయ శేఖర్, కొండ్రెడ్డి జనార్దన్ రెడ్డి,వరదా కిరణ్ యాదవ్, గాజులపల్లి రాఘవేంద్ర, మురికినాటి రామంజనేయులు, శ్రీనివాసులు, మేకల తిరుపాలయ్య, షేక్‌బాష, టిడిపి నగర నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గుండెపోటుతో సీనియర్ జర్నలిస్ట్ నరసింహులు మృతి

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

సీనియర్ పాత్రికేయులు బొల్లు నరసింహులు(61) గుండెపోటుతో శనివారం మృతి చెందారు. ఆయన సుదీర్ఘకాలం పాటు ఆంధ్రప్రభ దినపత్రికలో పాత్రికేయులుగా పనిచేశారు. ఒంటిమిట్ట శ్రీకోదండ రామాలయం చైర్మన్‌గా కూడా ఆయన పనిచేశారు. ఇటీవల ఆయన గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకున్నారు. పాత్రికేయ వృత్తిని వదిలేసి ఇంటి వద్దే వ్యాపారం చేసుకుంటూ ఉంటున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నరసింహులు పార్థివదేహాన్ని ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య, ఆయన తనయుడు విష్ణు, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగలరాయుడు, రాజంపేట పార్లమెంట్ టిఎన్‌టియుసి నాయకులు ఉన్నం కిరణ్, మండల నాయకులు గజ్జులు నరసింహారెడ్డి, బొబ్బిలి నాయుడు, పలువురు జర్నలిస్టులు, స్థానికులు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. నరసింహులు కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

మతసామరస్యానికి ప్రతీకలు పండుగలు

ప్రజాశక్తి - కడప అర్బన్



శ్రీనివాసరెడ్డిని సన్మానిస్తున్న సలావుద్దీన్

నగరంలోని ద్వారక నగర్‌లో ఉన్న టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి స్వగృహంలో సంక్రాంతి పండుగను పురస్క రించుకుని విందు ఏర్పాటు చేశారు. ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, వాసుని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సలావుద్దీన్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రత్యేకగా పండుగ జరుపుకోవడం ఎంతో హర్షనీయమన్నారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. జెవిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తాహిర్ శ్రీనివాసులురెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం ఆయన స్వగృహంలో పుష్పగుచ్చం అందజేశారు. కార్యక్రమంలో ఆర్.కె సేవా సమితి అధినేత అబ్దుల్ రాయల్ కరీముల్లా, మైనారిటీ నేత అబ్దుల్ వాజీద్, టిడిపి మైనారిటీ రాష్ట్ర నాయకులు జిలాని బాషా, యుఎంఎఫ్ నాయకులు రాష్ట్ర ప్రధానకార్యదర్శి రఫీఖాన్, అశ్రఫ్ అలీఖాన్ పాల్గొన్నారు.

అధిక ధర పలికిన కడప పట్టు గూళ్లు

ప్రజాశక్తి- కడప

పట్టుగూళ్లు

కాశినాయన మండలంలోని సావిశెట్టిపల్లె గ్రామానికి చెందిన చక్రపాణి అనే రైతు 300 పట్టు గూళ్ల కొనుగోలు చేసి పండించారు. సుమారు 283 కిలోల దిగుబడి రావడంతో మదనపల్లి పట్టు గూళ్ల మార్కెట్‌లో అధిక ధరకు కిలో రూ. 646కు విక్రయించారని జిల్లా పట్టు పరిశ్రమ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొత్తం 283 కిలోలకు గాను రూ. 1.80 లక్షలు వచ్చిందని చెప్పారు. జిల్లా చరిత్రలో ఒక పట్టు పంటలో ఇంత పెద్ద మొత్తంలో దిగుబడి, డబ్బులు రావటం మొదటిసారి అని చెప్పుకోవచ్చునని తెలిపారు.

తాగునీటి నీటి పైప్‌లైన్ లీకేజీ

ప్రజాశక్తి - కడప అర్బన్

పైప్ నుంచి లీకవుతున్న నీరు

నగరంలోని జగనన్న కాలనీ ఇళ్ల మధ్య ఉన్న మాచుపల్లి వాటర్ పైప్ లైన్ లీక్ కావడంతో నీరు వృథాగా పోతుంది. కార్పొరేషన్ అధికారులు, వాటర్ వర్క్స్ సిబ్బంది పట్టించుకోకపోవడంతో తాగునీరు రోడ్డు పాల వుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, సిబ్బంది స్పందించి లీకేజీని అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

క్రీడల్లో గెలుపోటములు సమానం

ప్రజాశక్తి-రామాపురం

క్రీడల్లో గెలుపు ఓటములు సమానమేనని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని రాచపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌లో శనివారం ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన వారికి సీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక ధృడత్వంతోపాటు మానసికంగా ఉల్లాసంగా ఉంటారని చెప్పారు. విజేతగా వడ్డేపల్లి, రన్నర్‌గా నల్లగుట్టపల్లె నిలిచాయి. కార్యక్రమంలో వైసిపి నాయకులు సర్పంచ్ వెంకటరెడ్డి, పెద్దిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, పోస్ట్ వెంకట్రాజు, చలామరెడ్డి, నాగార్జున పాల్గొన్నారు.

వ్యాపార రంగంలో తొలి అడుగు

- ప్రముఖ ఆడిటర్ పఠాన్ షరీఫ్ ఖాన్

ప్రజాశక్తి - కడప అర్బన్

ఇన్‌కమ్ ట్యాక్స్ జిఎస్‌టి ఆడిటర్‌గా 30 సంవత్సరాల నుంచి తన అన్న సీనియర్ ఆడిటర్ లయన్ పఠాన్ ఖాసిఖాన్‌తో కలసి జిల్లాలో మంచి గుర్తింపు పొందిన తాను వ్యాపార రంగంలోకి అడుగుపెట్టానని ప్రముఖ ఆడిటర్ పఠాన్ షరీఫ్ ఖాన్ అన్నారు. బుధవారం ప్రజాశక్తితో మాట్లాడుతూ ప్రస్తుతం ఆడిటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతూ మంచి యూనియన్ నాయకుడిగా గుర్తింపు పొందానని తెలిపారు. ఆడిటర్స్‌తోను జిఎస్‌టి, ఇన్‌కం ట్యాక్స్ అధికారులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ఉన్నానని పేర్కొన్నారు. తన మూడవ కుమారుడు పఠాన్ షాహిద్ ఖాన్ పేరిట ప్రతిష్టాత్మకమైన జిందాల్ కంపెనీ వారి శానిటరి ఫిటింగ్స్, ప్లంబరింగ్ ఐటమ్స్ జిల్లా ఆథరైజ్‌డ్ డిస్ట్రిబ్యూటర్‌గా నియమించారని తెలిపారు. కో-ఆపరేటివ్ కాలనీ, నెహ్రూ పార్కు ఎదురుగా పిఎస్ డిస్ట్రిబ్యూటర్స్ పేరుతో వ్యాపారాన్ని ప్రారంభించామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా జిందాల్ కంపెనీకి చెందిన శానిటరి ఫిటింగ్, ప్లంబరింగ్ వస్తువులు విక్రయిస్తామన్నారు. త్వరలో అధికారింగా ముఖ్యఅతిథుల చేతుల మీదుగా వ్యాపారిన్ని ప్రారంభిస్తామని తెలిపారు.

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా రఫీ

ప్రజాశక్తి - కడప

బాధ్యతలు స్వీకరిస్తున్న రఫీ

ఏపీఎస్పీడీసీఎల్ కడప సౌత్ ఆపరేషన్ సెక్షన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా వి.ఎం. రఫీ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన వైఎస్ఆర్ జిల్లా ఏపీ పవర్ డిప్లమో ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కూడా వ్యవహరిస్తున్నారు.బాధ్యతలు చేపట్టిన రఫీకి సిబ్బంది అభినందనలు తెలిపారు.

'ఏకలవ్య' ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

కడప అర్బన్ : ప్రతీ సంవత్సరమూ ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను శనివారం తారకరామ నగర్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథి ఏకలవ్య ఫౌండేషన్ విద్యాకమిటీ సలహాదారు గునిశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ సంక్రాంతికి ముగ్గులు వేయడం మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని, మహిళలను ప్రోత్సాహించాలనే ఉద్దేశంతో పోటీలు నిర్వహిస్తునట్లు తెలిపారు. పోటీలో స్థానిక మహిళలు, విద్యార్థినులు అధిక సంఖ్యలో ఉత్సహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. మొదటి ముగ్గురు విజేతలకు ప్రత్యేక బహుమతులు, పాల్గొన్న అందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. న్యాయనిర్ణేతలుగా విద్యా కమిటీ సభ్యులు బాలాజీ, గంగాధర్, విజయలక్ష్మి, అంగనవాడీ టీచర్ నాగలక్ష్మి వ్యవహరించారు. ఏకలవ్య విద్య విభాగం సమన్వయకర్త నరేష్ కుమార్, అక్షయ విద్యా కేంద్ర బోధకురాలు అఖిల, స్థానికులు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం చేస్తున్న శ్రీనివాసులు

పోటీలు మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయి

ప్రజాశక్తి - కడప అర్బన్

పండుగ పూట క్రీడా పోటీలు మానసిక వికాసం, ఉల్లాసాన్ని ఇస్తాయని, పండుగలకు ప్రభుత్వమే ఆటల పోటీలు నిర్వహించాలని డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు జి. చంద్రశేఖర్ కోరారు. శనివారం స్థానిక రామ కృష్ణనగర్‌లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా నగర కమిటీల ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు, ముగ్గుల పోటీలు, స్లో మూవింగ్ సైకిల్ పోటీలు, ఉండమ్మా బొట్టు పెడతా పోటీలు నిర్వహించారు. విజేతలైన వారికి డివైఎఫ్ఐ నగర ప్రధాన కార్యదర్శి డి.ఎం.ఓబులేసు అధ్యక్షతన ఆర్‌కె నగర్ లోని సుందరయ్య స్మారక ట్రస్ట్ భవనంలో సభ నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జి.చంద్రశేఖర్ క్రీడాపోటీల్లో పాల్గొనే ఔత్సాహకుల్లో సమయస్ఫూర్తిని, సామర్థ్యాన్ని వెలుగులోకి తెస్తాయన్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవుల ఐక్యతకు మత సామరస్యత పెంపొందించేందుకు ప్రభుత్వాలే పండుగల సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి యువతి యువకుల్లో చీరల పట్ల శ్రద్ధ అవగాహన ఆసక్తిని పెంపొందించాలని డిమాండ్ చేశారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి అఖిల, ద్వితీయ బహుమతి కార్తిక, తృతీయ బహుమతి బి.మౌనిక గెలుచుకున్నారు. ఉండమ్మా బొట్టు పెడతా పోటీల్లో ప్రథమ బహుమతి రేణుక గెలుపొందారు.స్లో సైకిల్ రేస్ లో ప్రథమ బహుమతి అరుణ్, ద్వితీయ బహుమతి రేవంత్ గెలుచుకున్నారు. క్రికెట్ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి విన్నర్స్ బ్యాంకర్స్ టీం, ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ట్రెజరర్ బి. లక్ష్మీదేవి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రారెడ్డి, ఐద్వా మహిళా సంఘం జిల్లా ట్రెజరర్ జమీల బేగం, కామేశ్వరమ్మ, మహిళలు పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గులు వేస్తున్న మహిళలు

కార్మికులతో కలిసి భోగిమంటలు వేస్తున్న కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్

కార్మికుల కుటుంబాల్లో వెలుగులు : కమిషనర్

ప్రజాశక్తి- కడప అర్బన్

భోగిమంటల వెలుగుల మున్సిపల్ కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపాలని, అందరికీ భోగ భాగ్యాలను అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఆకాంక్షించారు. పాత మున్సిపాలిటీ కార్యాలయంలో భోగి మంటలు వేసే కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షులు చంద్రారెడ్డి, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపాల్, నగర అధ్యక్షులు సుంకర రవి మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు సేవకుడిగా ఉన్న మున్సిపల్ వర్కర్స్‌కు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.ఎం. ఓబులేసు, కంచుపాటి శ్రీరామ్, ప్రకాష్, సుంకర కిరణ్ ,శ్రీధర్ బాబు, బాలాజీ, నరసింహ, రాజు పెంచలయ్య, కుమార్, ఓబులేసు, దాసు, ఆదాము, పుల్లయ్య, రమణ, జి శివశేఖర్ పాల్గొన్నారు.

నేడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పోరుమామిళ్ల : 1989-1990వ సంవత్సరంలో పట్టణంలోని పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఆదివారం ఉదయం 7 గంటలకు ప్రారంభం అవుతుందని పూర్వ విద్యార్థులు సిరాజ్ బాషా, రాంప్రసాద్, జేమ్స్ కుమార్ సిద్దేశ్వరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. విద్య నేర్పిన గురువులను సత్కరించడం, పదవతరగతిలో పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

18న కానిస్టేబుల్ మోడల్ పరీక్షలు

ప్రజాశక్తి- పోరుమామిళ్ల టౌన్

డివైఎఫ్ఐ సుదీర్ఘ పోరాటం ఫలితంగా 2022 నవంబర్ 28న రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా పోలీస్ కానిస్టేబుల్ 6100, ఎస్ఐ 411 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసిందని, ముందస్తున్న డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని అన్నారు. శనివారం పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో మోడల్ పరీక్ష కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగేళ్లుగా పోలీస్ శాఖలో నోటిఫికేషన్ లేనందున వయోపరిమితి ఐదు సంవత్సరాలకు పెంచాలని డివైఎఫ్ఐ యువజన సంఘం పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహించిందన్నారు. పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లకు వయోపరిమితి పెంచిందని తెలిపారు. ఈనెల 22న ప్రిలిమ్స్ పరీక్షలు రాస్తున్న నిరుద్యోగులకు మోడల్ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రముఖ విద్యావేత్త ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు పర్యవేక్షణలో వారి బృందం ఆధ్వర్యంలో ప్రశ్నాపత్రం సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఐదు లక్షలకు పైగా నిరుద్యోగులు పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారని, ప్రభుత్వం వీరికి చదువు కోవడానికి సమయం ఇవ్వనందున తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో పరీక్షలు పట్ల వారికి భయాందోళన లేకుండా పరీక్ష పత్రం పట్ల అవగాహన కోసమే ఈ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. మోడల్ పరీక్షలు డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. పోలీస్ కానిస్టేబుల్‌కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఈ అవ న్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో కడప, బద్వేల్, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పోరుమామిళ్లల్లో నిర్వహిస్తామని తెలిపారు. 9912758515, 6302 307192, 9502494474, 9912921048, 8008057247లలో సంప్రది ంచాలని కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పోరుమామిళ్ల మండల కన్వీనర్ సుందరయ్య, యుటిఎఫ్ నాయకులు జిల్లా కార్యదర్శి జోజయ్య, జిల్లా మాజీ కార్యదర్శి కె. చెన్నయ్య, పోరుమామిళ్ల అధ్యక్షులు కృష్ణయ్య, కాశినాయన మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కలసపాడు మండలం అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - మైదుకూరు

స్థానిక ఆర్టిసి బస్టాండ్ ప్రవేశ ద్వారం శనివారం అధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్టారు. ఈనెల 4న 'ప్రజాశక్తి' దినపత్రికలో 'గుంతల రోడ్డు బాగు చేయరూ..!' అనే శీర్షిక కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన మైదుకూరు ఆర్టిసి డిపో మేనేజర్ రోడ్డు గుంతలను పూడ్చించారు. ఈ సందర్భంగా స్థానికులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

రోడ్డుకు చేపట్టిన మరమ్మతులు

రేపు వెదురూరులో బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి - చాపాడు

సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం మండల పరిధిలోని వెదురూరు పార్వతి దేవి సమేత సంగమేశ్వర దేవస్థాన ఆవరణలో బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ పోటీల్లో విజేతగా నిలిచిన వృషభరాజముల యజమానులకు మొదటి బహుమతిగా రూ.1,00,116, రెండవ బహుమతిగా రూ.70,116, 3వ బహుమతిగా రూ.40,116, నాలుగో బహుమతిగా రూ.20,116, 5వ బహుమతిగా రూ.10,116 అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

నరహరిపురంలో..

మండలంలోని నరహరిపురం గ్రామంలో సోమవారం బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. మకర సంక్రాంతి మహోత్సవంలో భాగంగా జాతీయస్థాయి సీనియర్ వృషభ రాజములచే బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతిగా రూ.1,10,116, ద్వితీయ బహుమతిగా రూ.75,016, తృతీయ బహుమతిగా రూ.40,016, నాల్గవ బహుమతిగా రూ.20,016, ఐదో బహుమతిగా రూ.10,016 అందజేయనున్నట్లు వివరించారు. అలాగే బండలాగుడు పోటీల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

ఘనంగా భోగి సంబరాలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

సంక్రాంతి పండుగలో భాగంగా శనివారం భోగి పండుగను ప్రజలు ఎంతో ఉత్సాహంగా, సంతోషంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శనివారం తెల్లవారుజామునే భోగి మంటలు వేశారు. పిల్లలు, పెద్దలు తమ ఇళ్ల ముందు భోగి మంటలు వేసి పండుగ సంప్రదాయాన్ని కొనసాగించారు. చిన్న పిల్లలకు రేగి పండ్లు తలమీద వేసి ఆశీర్వదించారు. పలుచోట్ల మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.

భోగి మంటలు వేస్తున్న ప్రజలు

మహిళను కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి - మైలవరం

ఆత్మహత్య చేసుకోబోతున్న మహిళను మైలవరం పోలీసులు కాపాడారు. వివరాల్లోకి వెళితే.. జమ్మలమడుగు మండలం మొరగుడి గ్రామానికి చెందిన కంభం ఆదిలక్ష్మి కుటుంబ సమస్యలతో ఆత్మహత్య చేసుకునేందుకు మైలవరం జలాశయం వద్దకు చేరుకుంది, అటుగా వెళుతున్న ఆటో డ్రైవర్ టి.వెంకటయ్య అనుమానించి ఎస్ఐ రామకృష్ణకు సమాచారమిచ్చారు. గుర్రప్ప కోనకు ఎలా వెళ్లాలని ఆదిలక్ష్మి అడగడంతో వెంకటసుబ్బయ్య ఇటు కాదని కోనకు వెళ్లే దారిని చూపించారు. అయినా ఆదిలక్ష్మి జలాశయం వైపు వెళ్తుండటంతో డ్రైవర్ అనుమానించారు. ఎస్ఐ తన సిబ్బందితో ఆదిలక్ష్మిని సురక్షితంగా పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు. క్షణికావేశంలో ప్రాణాలు తీసుకోవాలనే ఆదిలక్ష్మి, కుటుంబ సభ్యులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. సమాచారం అందిన వెంటనే స్పందించిన ఎస్ఐ రామకృష్ణను, సిబ్బందిని, ఆటో డ్రైవర్ వెంకటసుబ్బయ్యను ఎస్‌పి అన్బురాజన్ ప్రత్యేకంగా అభినందించి, రివార్డును ప్రకటించారు. ప్రజల్లో పోలీస్‌శాఖపై ఉన్న నమ్మకం, గౌరవం పెరిగింది. ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలని ఆయన ఆకాంక్షించారు.

మెగా వాలీబాల్ పోటీలు ప్రారంభం

గాలివీడు : మండలంలోని గోరాన్ చెరువు గ్రామ కలిమిరెడ్డిగారిపల్లెలో కీ.శే. కలిమిరెడ్డి బొజ్జన్న జ్ఞాపకార్థం జిల్లా స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్ శనివారం టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు, మాజీ ఎంఎల్‌ఎ రమేష్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్ ఎజిఎం రమణ, మాజీ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి, సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, కుమార్ నాయుడు, పార్థసారథి రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ సర్పంచులు బి.కె.ఎం.రియాజ్, ప్రభాకర్ నాయుడు, చిన్నపరెడ్డి, బల్రామ్ నాయుడు, రెడ్డప్పరెడ్డి, టిడిపి నాయకులు బాషా, జకీర్, రెడ్డి ప్రసాద్, రమేష్ బాబు, శివప్ప నాయుడు, రామచంద్రారెడ్డి, రాఘవ, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

క్రైం కార్నర్

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు-ముద్దనూరు టోల్ గేట్ వద్ద పక్క శివలక్ష్మి (36) అనే మహిళ అనుమానాస్పదంగా మృతి చెందింది. మృతురాలి బంధువుల వివరాల మేరకు.. శివలక్ష్మి, పక్క శ్రీనివాసులు భార్యభర్తలు. వీరికి ముగ్గురు ఆడపిల్లలు. ఆమె సంక్రాంతి సందర్భంగా శనివారం ప్రియుడు చెన్నయ్యతో కలిసి ముద్దనూరు వైపు వెళ్లారని తెలిసింది. అక్కడ ఏమి జరిగిందో శివలక్ష్మి తలకు తీవ్ర గాయాలై మృతి చెందింది. 108లో జమ్మలమడుగు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శివలక్ష్మి స్వగ్రామం మైలవరం మండలం వేపరాల. చెన్నయ్య టూరిజం శాఖలో పనిచేస్తున్నట్లు సమాచారం. చెన్నయ్య కొంతకాలంగా మారుతోంది ఉంటున్నారు. మృతురాలి బంధువులు అనుమానాస్పద మృతిగా ఆరోపిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. చెన్నయ్యను విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శివలక్ష్మి (ఫైల్‌ఫోటో)

విగ్రహాన్ని ఎత్తుకెళ్లిన దుండగులు

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని ఇడుపులపాయ పంచాయతీ పరిధిలోని మారుతినగర్ సమీపంలో పంట పొలాల్లో ఉన్న చింతల గంగమ్మ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. 450 సంవత్సరాలు క్రితం ఈ విగ్రహం వెలిసిందని స్థానికులు చెబుతున్నారు. పురాతన ఆలయం నిమ్మ తోటల్లో ఉండడంతో ఈ ఆలయం వద్దకు ప్రతి ఆదివారం భక్తులు వచ్చి పూజలు చేస్తారు. మూడు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో వచ్చి ఆలయంలో ఉన్న చింతల విగ్రహాన్ని అపహరించుకెళ్లిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇడుపులపాయకు చెందిన బాబు అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపింది. దుండగుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

విగ్రహం చోరీకి గురైన ప్రదేశం

విస్తారంగా దోస సాగు

ప్రజాశక్తి - చాపాడు

నియోజకవర్గ వ్యాప్తంగా దోస సాగును రైతులు విస్తారంగా సాగు చేస్తున్నారు. ముఖ్యంగా చాపాడు, మైదుకూరు, ఖాజీపేట మండలాల్లో దోస సాగును రైతులు చేపడుతున్నారు. సాధారణ రకంతోపాటు, జ్యూస్ రకం దోసకాయలను అధికంగా సాగు చేస్తున్నారు. చాపాడు మండల పరిధిలో అయ్యవారిపల్లి, రామదాసుపురం, సీతంపల్లె, సీతారామపురం, చియ్యపాడు, మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో సరస్వతిపేట, చుట్టుపక్కల ఖాజీపేట మండల పరిధిలో బుక్కాయపల్లి, గుంటూరు కొట్టాలు, నడిపెన్న కొట్టాలు, భూమాయపల్లి తదితర గ్రామాల పరిధిలో దోస సాగును రైతులు చేపడుతున్నారు. గత ఏడాది సాగు చేసి నిలువ చేసిన విత్తనాలు, కంపెనీ ప్యాకెట్ విత్తనాలు సాగు చేస్తున్నారు. ప్యాకెట్ రూ.1000 వెచ్చించి కొనుగోలు చేసి సాగుచేస్తున్నారు. ఎకరాకు రెండు ప్యాకెట్లు వినియోగిస్తున్నారు. అలాగే సాగుతోపాటు ఎరువులు వినియోగిస్తూ చేపడుతున్నారు. కాడి ఎద్దులకు, ఎరువులకు ఈ ఏడాది అధికంగా ఖర్చు అవుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. కాడెద్దులకు, విత్తనాలు ఎరువులతో కలిపి ఎకరాకు రూ.10 వేలకుపైగా ఖర్చు అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. నియోజకవర్గ పరిధిలో వెయ్యి ఎకరాలకుపైగా దోస సాగును రైతులు చేపడుతున్నారు. వారం పది రోజుల్లో సాగు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

సీతారామాపురం వద్ద సాగు చేపడుతున్న దోసపంట

'కొనిరెడ్డి'ని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం : ఎమ్మెల్యే

ఎమ్మెల్యేకు పూలమాల వేస్తున్న సర్పంచు శివచంద్రారెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

కొత్తపల్లి సర్పంచు కొనిరెడ్డి శివచంద్రారెడ్డిని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. కొంతకాలంగా వీరు ఒకరికొకరు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. అయితే స్థానిక మున్సిపల్ కార్యాయలంలో శనివారం శివచంద్రారెడ్డి ఎమ్మెల్యేను కలిసి పూలమాల వేసి కరచాలనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మా ఇద్దరిది అన్నదమ్ముల అనుబంధం అని పేర్కొన్నారు. శివచంద్రారెడ్డి పునరాగమనం శుభసూచకమన్నారు. ఇటీవల పట్టణంలో వ్యాపిస్తున్న ప్రచారాలకు చెక్కు పెట్టేలా శివచంద్రారెడ్డి స్వచ్ఛందంగా తన స్నేహ హస్తాన్ని చాచారన్నారు. తాము మునుపటి కంటే ప్రేమగా బాధ్యతగా వ్యవహరిస్తామన్నారు. నావారి అసమ్మతిపై కొన్ని పత్రికలు అభూత కల్పనలు చేస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇటీవల సస్పెన్షన్‌కు గురైన 5వ వార్డు కౌన్సిలర్ మురళీధర్‌రెడ్డికి తనకు ఎలాంటి రాజకీయ సంబంధాలు లేవన్నారు. గౌస్ తమ పార్టీకి చెందిన వ్యక్తి కాదన్నారు. దూరంగా ఉన్న మున్సిపల్ వైస్ ఛైర్మెన్ ఖాజా, కౌన్సిలర్ మునీర్ తనకు తమ్ముళ్లాంటివారన్నారు. అందరం ఐక్యంగా వైసిపి బలోపేతానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. శిచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి తామిద్దరం స్నేహితులమన్నారు. తన పంచాయతీ అభివృద్ధికి ఎమ్మెల్యే చక్కగా సహకరిస్తున్నారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాచమల్లుకు తమ పంచాయతీ నుండి ఎక్కువ మెజార్టీ తెప్పించేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకలు, కారకర్తలు పాల్గొన్నారు.

జిఒ-1 అప్రజాస్వామికం : టిడిపి

జమ్మలమడుగు రూరల్ :

వైసిపి ప్రభుత్వం ఇటీవల తెచ్చిన జిఒ నంబర్ వన్ ప్రతులను టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి శనివారం భోగిమంటల్లో దగ్ధం చేశారు. ముందుగా ఆయన ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో ప్రజలు పెరిగిన అన్ని రకాల ధరలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇలాంటి అరాచక పాలనను వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఓటు అనే ఆయుధంతో గద్దె దింపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మైనార్టీ నాయకులు కళాయగిరి ఖదీర్, నాయకులు పొన్నతోట శీను, మల్లికార్జున, రాయల్ కిరణ్, యనమల తులసిరెడ్డి, జయచంద్ర, నరసింహ, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. **వేంపల్లె :** వైసిపి ప్రభుత్వం జారీ చేసిన చీకటి జిఒ వన్ అప్రజాస్వామికమని, దీన్ని వెంటనే రద్దు చేయాలని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ డిమాండ్ చేశారు. శుక్రవారం భోగి మంటల్లో ఆ జిఒ ప్రతులను వేశారు. కార్యక్రమంలో టిడిపి పార్లమెంటు ఎస్‌టి సెల్ అధ్యక్షుడు మేదర రవికుమార్, మహమ్మద్ ఇనాయతుల్లా, గంగధర్, గోగుల మల్లికార్జున, మారుతి, ఈశ్వరయ్య, మాజీ ఎంపిటిసి వెంకటయ్య, డక్కా రమేష్, రైతు సంఘం తాలూకా ఇన్‌ఛార్జి నాగభూషణంరెడ్డి, మహబూబ్ షరీఫ్, యాసిన్ పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్ :** స్థానిక వైఎంఆర్ కాలనీలో తన నివాసం వద్ద టిడిపి జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి భోగి మంటల్లో జిఒ నంబర్ వన్ ప్రతులను దగ్ధం చేశారు. కార్యక్రమంలో తెలుగు మహిళ నాయకురాలు మల్లెల లక్ష్మీ ప్రసన్న, సిద్దయ్య, సుబ్బరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **మైదుకూరు :** రాష్ట్ర ప్రభుత్వం రాత్రికి రాత్రి తీసుకువచ్చిన జిఒ వన్ ప్రతులను శనివారం తెల్లవారుజామున పెద్దశెట్టిపల్లెలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్, గీత ఆధ్వర్యంలో భోగిమంటల్లో దగ్ధం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నేట్లపలి శేఖర్, బాలగని నాగయ్య, యువకులు నేట్లపలి సుబ్బారాయుడు, సుధాకర్, సుధీర్, భరత్, మునికుమార్ పాల్గొన్నారు.

జిఒ ప్రతులను భోగి మంటల్లో వేస్తున్న భూపేష్‌రెడ్డి, నాయకులు

పసిడిపురి అభివృద్ధే నా ఆకాంక్ష : ప్రవీణ్

ప్రజా సమస్యలు వింటున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పసిడిపురి అయిన ప్రొద్దుటూరు అభివృద్ధే నా ఆకాంక్ష అని టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక 8వ వార్డు రాఘవేంద్ర స్కూల్ వద్ద నుండి శనివారం ప్రవీణ్ ఆధ్వర్యంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనతో రాష్ట్రం అధోగతిపాలైందన్నారు. సైకో పోవాలి.. సైకిల్ పాలన రావాలన్నారు. ఇక్కడ మాటల గారడీ తప్ప అభివృద్ధి లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు ప్రవీణ్ పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల్లో పాలక పక్షానికి ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ముక్తియార్, రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబుల్‌రెడ్డి, రాజుపాలెం మండలం కన్వీనర్ దనిరెడ్డి విశ్వనాథరెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, 8వ వార్డు మాజీ కౌన్సిలర్ సురసుర సాలయ్య, చెన్నయ్య, సురసుర శ్రీనివాసులు, మధు, ఖదీర్, ఘపుర్, వెంకటరమణ పాల్గొన్నారు.

కమనీయం.. కల్యాణోత్సవం

శ్రీ వృషభాచలేశ్వర స్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ప్రజాశక్తి - వేంపల్లె

ధనుర్మాసం పూజల్లో భాగంగా భోగి పండుగను పురస్కరించుకుని శనివారం శ్రీలక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని కమణీయంగా నిర్వహించారు. ఈ దేవస్థానానికి అనుసంధానంలో ఉన్న మెయిన్ బజార్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వృషభాచలేశ్వరస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ఇఒ శ్రీధర్, దేవస్థానం చైర్మన్ వెంకటేష్ తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రవీణ్ నేతత్వంలో వేంపల్లెకు చెందిన కొత్తపల్లె రమేష్‌బాబు ధర్మపత్ని ధరణిప్రియ కుటుంబ సభ్యులు, కడపలోని బృందావన్ కాలనీకి చెందిన శివశంకర్, సుగుణ దంపతుల సహకారంతో కల్యాణం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు గడ్డం బాలాజీ, శ్రీనివాసులు, రాధమ్మ, గంగాధర్, ఆలయ సిబ్బంది కొండయ్య, లక్ష్మిరెడ్డి, దాసిరెడ్డి పాల్గొన్నారు.

మాధవరాయ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మైదుకూరు

భోగి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి శనివారం శ్రీలక్ష్మీ మాధవరామస్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ భూమిరెడ్డి సుబ్బారాయుడు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర, పట్టణ అధ్యక్షుడు కెపి లింగన్న, ఎలిశెట్టి ప్రసాద్, ములే భరత్, పల్లపోతుల కిరణ్మయి పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, నాయకులు

కనిపించని పౌర సమాచార బోర్డు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

సెక్షన్ 5(1), (2) ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అథారిటీ పేర్లు, హోదా, ఫోన్‌నంబర్లు, ఇ-మెయిల్, కార్యాలయ చిరునామాతో స్థానిక భాషలో ప్రజలకు బోర్డులు కనబడేలా ప్రభుత్వ కార్యాలయం బయట ఏర్పాటు చేయాలి. అయితే ఎర్రగుంట్ల నగర పంచాయతీ కార్యాలయంలో ఎలాంటి సమాచార బోర్డుల్లేకపోవడం గమనార్హం. చట్టాలు అమలు చేయాల్సిన అధికారులే పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. సమాచారం అడుగుటకు భారత దేశంలోని ప్రతి పౌరుడికి హక్కు ఉంటుందని, అడిగిన సమాచారం ఇవ్వడంతోపాటు సమాచార పత్రం కార్యాలయంలో ఎవరికి అందించాలనే విషయం కూడా ప్రజలకు తెలియజేసే బాధ్యత కార్యాలయ అధికారులదేనని పలువురు పేర్కొంటున్నారు. పౌర సమాచారానికి సంబంధించిన బోర్డులను కార్యాలయం వద్ద ఏర్పాటు చేయాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

ఎర్రగుంట్ల మున్సిపల్ కార్యాలయం

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - దువ్వూరు

మండలంలోని నేలటూరు గ్రామంలో సంక్రాంతి సంబరాలను శ్రీకృష్ణ యాదవ సేవా సమితి కువైట్ ఎన్నారై వారి సహకారంతో కెఎస్ఆర్ హరిత ఫౌండేషన్ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు పరుగు పందెం, ఖోఖో, మ్యూజికల్ ఛైర్, తాడు లాగే ఆట, ఫ్రాగ్ జంప్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచు పి.రవీంద్రారెడ్డి, శారదమ్మ, ఎఎస్ఐ ఎం.శ్రీనివాసులు, ఉపసర్పంచు టి.సుకన్య, కెఎస్ఆర్ హరిత ఫౌండేషన్ ట్రెజరర్ కదిరి హరిత, చైర్మన్ సంజీవరాయుడు యాదవ్, ప్రధానోపాధ్యాయడు రవీంద్రారెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న సర్పంచు, ఎఎస్ఐ

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

-పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ హిమాచల్‌ప్రదేశ్‌లో ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించిందన్నారు. 1.36 లక్షల మంది ఉద్యోగులకు, విశ్రాంతి ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రతి ఏడాది రూ.900కోట్లు అదనంగా ఆర్థిక భారం పడుతుందన్నారు. రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ మిత్రపక్షంగా ఉన్న జార్ఖండ్ ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే నిర్ణయాన్ని తీసుకోవడం హర్షణీయమన్నారు. ఎపిలో వైసిపి ప్రభుత్వ ఉద్యోగులను, విశ్రాంతి ఉద్యోగులను దారుణంగా నమ్మించి మోసగించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయగా ఎపి ప్రభుత్వానికీ ఎందుకు సాధ్యం కాదని తులసిరెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలైన వైసిపి, జనసేన, టిడిపి బూతుల పార్టీలుగా తయారు కావడం శోచనీయమని అన్నారు. ముందుగా భోగి మంటల్లో జిఒ వన్ ప్రతులను కార్యకర్తలతో కలిసి దగ్ధం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, ఉత్తన్న, బీగాల రామకృష్ణ, అమర్నాథ్‌రెడ్డి, శివ, వెంకటేష్, బద్రీ, రాఘవయ్య, చెన్నకేశవ పాల్గొన్నారు.

స్టార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

ప్రజాశక్తి - మైదుకూరు

సంక్రాంతి సంబరాల సందర్భంగా స్టార్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ పోటీలను స్థానిక జడ్‌పి హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 12 నుండి 13వ తేదీ వరకు పోటీలు నిర్వహించామన్నారు. వాలీబాల్‌లో మొదటి బహుమతి దువ్వూరు టీం, రెండవ బహుమతి నెలటూరు టీం గెలుచుకుందన్నారు. మొదటి బహుమతిగా రూ.10,000 సింగవరం సురేష్, సింగవరం సునీల్ బహూకరించారు. రెండవ బహుమతిగా రూ.5,000 మధుసూదన్ శర్మ బహుకరించారు. కబడ్డీ పోటీలో మొదటి బహుమతిని వెంకీ ఈగల్స్, రెండవ బహుమతి శ్రీరామ్‌నగర్ యూత్ అందుకుంది. మొదటి బహుమతి రూ.10,000 మూలే భరత్ కుమార్ రెడ్డి అందజేశారు. రెండవ బహుమతి రూ.5,000 మాచునూరు సుధీర్‌కుమార్ బహుకరించారు. ఈ పోటీలు దిగ్విజయంగా జరగడానికి ఎంఆర్‌ఎఫ్ సుబ్బయ్య, గవ్వల సుబ్బయ్య సహకరించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్టార్స్ అసోసియేషన్ సభ్యులు గవ్వల సందీప్, పసుపులేటి కొండయ్య, ఆకుల చందు, దండు నారమ్మ గారి వెంకటసురేష్, హుస్సేన్, అబీద్, సాయి, సైఫ్‌ఉద్దీన్, భైరవస్వామి పాల్గొన్నారు.

విజేతలతో నిర్వాహకులు

వృక్షాలు మానవ మనుగడకు సోపానాలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

వృక్షాలు మానవ మనుగడకు సోపానాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి బాధ్యతగా పెంచాలని పూర్వపు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పేర్కొన్నారని ప్రొద్దుటూరుకు చెందిన ప్రముఖ చిత్రకారిణి ప్రసన్న తెలిపారు. 'సేవ్‌ట్రీస్' ప్రాజెక్ట్‌లో భాగంగా ప్రసన్న శనివారం వెంకయ్యనాయుడును తన నివాస భవనంలో తను చిత్రించిన బొమ్మను బహూకరించారు. ఈ సందర్భంగా ప్రసన్న స్థానిక విలేకరులతో ఫోన్‌లో మాట్లాడారు. కార్యక్రమంలో సేవ్‌గర్ల్‌ఛైల్డ్ ప్రాజెక్ట్ అధినేత తుపాలకు రామాంజనేయరెడ్డి, సభ్యులు నారాయణ పాల్గొన్నారు.

చిత్రాన్ని వెంకయ్యనాయుడుకు బహూకరిస్తున్న ప్రసన్న

అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ నిర్మించరూ..!

ప్రజాశక్తి - ఖాజీపేట

స్థానిక అగ్రహారంలోని అంగన్వాడీ కేంద్ర భవనానికి ప్రహరీ లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంగన్వాడీ కేంద్రం చుట్టూ కంపచెట్లు, చెత్తచెదారం పెద్ద ఎత్తున పేరుకుపోవడంతో విష పురుగులు అధికంగా ఉన్నాయి. చిన్నారులను అంగన్వాడీ కేంద్రానికి పంపాలంటే భయంగా ఉందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. అంగన్వాడీ కేంద్రం నిర్మించి ఏళ్లు గడుస్తున్నా ప్రహరీకి నోచుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని పేర్కొంటున్నారు. ప్రహరీ లేకపోవడం వల్ల పశువులు సైతం అంగన్వాడీ కేంద్ర భవనంలోకి వచ్చి పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నాయి. ప్రహరీ నిర్మించాలని పలుమార్లు స్థానికులు కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ నిర్మించాలని కోరుతున్నారు.

ప్రహరీకి నోచుకోని అగ్రహారం అంగన్వాడీ కేంద్రం

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని శిల్పారామంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని భోగి పండుగ రోజు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రసాద్ కోలా, బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ సహకారంతో మాస్టర్ చిట్టి, డిజే డ్యాన్స్ అకాడమి వారి శిష్య బృందంచే జానపద, వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో శిల్పారామం అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నృత్యాలు చేస్తున్న చిన్నారులు